

**అట్టహాసంగా ముగిసిన గణపతి నిమజ్జోత్సవాలు**


# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

సోమవారం 08 సెప్టెంబర్ 2025 పేజీలు : 12


## సుప్రీంకోర్టు నోటీసులకు తక్షణ మే ప్రభుత్వం నివేదిక పంపాలి

**సోయం, తెల్లం, ల జోలికి వస్తే ఖబర్దార్ రాజ్ గోండ్ సేవా సమితి నాయకులు**



సుప్రీంకోర్టు ఇటీవల కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలకు అందజేసిన నోటీసులకు తక్షణమే నివేదిక లు సమర్పించాలని, లంబాడీ లను ఎస్టీ జాబితా నుంచి తొ లగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు ల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, ఖబర్దార్ అని రాజ్ గౌడ్ సేవా సమితి రాష్ట్ర నాయకు లు హెచ్చరించారు.

# ప్రశాంతంగా ముగిసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**
**కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభి నందనలు**
**తెలియజేసిన జిల్లా ఎస్పీ**
**గణపతి మండపాల నిర్వాహ కుల, హిందూ సంఘాల, మి లాద్ ఉన్ నబీ ఉత్సవ కమిటీ ల ముఖ్యభూమిక**
**నిర్విరాగంగా 11 రోజుల పా టు శ్రమించిన జిల్లా పోలీసు యంత్రాంగానికి అభినందనలు**
**ఉట్నూర్ ఎఎస్పి తో కలిసి పెన్ గంగా వద్ద నిమజ్జన ప్రక్రియ ప రిశీలన**
**చివరి రోజు నిర్విరామంగా ప నిచేసి నిమజ్జన ఉత్సవాలను విజయవంతం చేసిన జిల్లా పో లీసు యంత్రాంగం**
**ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు లేకుండా నిమజ్జన ప్రక్రియ పూర్తి**



వార్త 2లో

## గణపతికి 56 రకాల నైవేద్యాలు ప్రసాదంగా

**బోథ్, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)**

బోథ్ మండల కేంద్రంలోని హనుమాన్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఆదివారం వినాయక విగ్రహానికి 56 రకాల నైవేద్యాలను భక్తులు సమర్పించారు. అనంతరం మహిళలు పలు రకాల నృత్యాలు కోలాటాలతో ఆడి పాడి అలరించారు. మహిళ భక్తులు భక్తిగా కొలచి పాడి పంటలతో సమృద్ధిగా విరజిల్లుతూ సుఖ సంతోషాలు సౌభాగ్యంగా ఉండేలా దీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి సభ్యులు, మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## కడెం ప్రాజెక్టును సందర్శించిన హైకోర్టు జడ్జి

**కడెం, సెప్టెంబర్ 7(ప్రజా జ్యోతి):**

కడెం ప్రాజెక్టు హైకోర్టు జడ్జి సృజన, నిర్మల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి, ఆదివారం ఉదయం సందర్శించారు.వారు బోటులో విహరిస్తూ ప్రాజెక్టు పరిసర అందాలను తిలకించారు. ఇక్కడి ప్రకృతి దృశ్యాలు కాశ్మీర్ అందాలను తలపిస్తున్నాయని జడ్జి సృజన కొనియాడారు, కొండలు గుట్టలు, నదులు,అందాలు మరవలేని అనుభూతిని ఇచ్చాయని పేర్కొన్నారు. ప్రాజెక్టు సందర్శన వారికి ఆహ్లాదకరంగా ఉందని తెలిపారు.



## బిజెపి ఎంపీల వర్క్ షాప్ లో పీఎం మోడీతో ఎంపీ జి.నగేష్

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 7, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ పార్లమెంట్ స భ్యులు గోడం నగేష్ ఆదివారం ఢిల్లీలో జరిగిన బీజేపీ ఎంపీ ల వర్క్ షాప్ లో పాల్గొన్నారు. నగేష్ ప్రధాని నరేంద్ర మోడీ వ రుసలో కూర్చున్నారు. వారితో మన తెలంగాణ రాష్ట్ర ఎంపీ లు కూడా ఉన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

### కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభి నందనలు తెలియజేసిన జిల్లా ఎస్పీ

### గణపతి మండపాల నిర్వాహ కుల, హిందూ సంఘాల, మి లాద్ ఉన్ నబీ ఉత్సవ కమిటీ ల ముఖ్యభూమిక

### నిర్విరాగంగా 11 రోజుల పా టు శ్రమించిన జిల్లా పోలీసు యంత్రాంగానికి అభినందనలు

### ఉట్నూర్ ఎఎస్పి తో కలిసి పెన్ గంగా వద్ద నిమజ్జన ప్రక్రియ ప రిశీలన

### చివరి రోజు నిర్విరామంగా ప నిచేసి నిమజ్జన ఉత్సవాలను విజయవంతం చేసిన జిల్లా పో లీసు యంత్రాంగం

### ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు లేకుండా నిమజ్జన ప్రక్రి య పూర్తి

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 7, (ప్రజా జ్యోతి)**

రాష్ట్రంలోని అత్యంత ప్రతిష్టా త్మకంగా నిర్వహించే ఆదిలాబా ద్ జిల్లాలోని గణపతి నవరాత్రి ఉత్సవాలను జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిశలు కష్ట పడుతూ 11 రోజులపాటు ని ద్రాహారాలు మాని విధులను నిర్వర్తించి ప్రశాంత వాతావర ణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా పూర్తి చేసినందుకు జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ జిల్లా యంత్రాంగానికి అభినందనలు తెలియజేశారు. ప్రశాంతంగా నవరాత్రి ఉత్సవా లను పూర్తి చేయడానికి జిల్లా యువత, గణపతి మండపాల నిర్వాహకులు, హిందూ సం ఘాల నాయకులకు, ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి సం స్కృతి ప్రతి ఏటా కొనసాగాల ని కోరారు. అదేవిధంగా 11 రో జులపాటు 24 గంటలు శ్రమిం చిన పోలీసు సిబ్బంది సివిల్, రిజర్వ్, హోంగార్డ్ సిబ్బంది, స్పె షల్ పార్టీ, క్యూఆర్టి వారికి అభి నందనలు తెలిపారు. 150 మంది ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు





సక్రమంగా విధు లు నిర్వర్తించి తమ వంతు పా త్ర పూర్తి చేసినందుకు అభినం దనలు తెలిపారు. పూర్తిగా జి ల్లా వ్యాప్తంగా ఆదిలాబాద్ ప ట్టణం, బోథ్, ఉట్నూర్, ఇచ్చో డ లాంటి ముఖ్యమైన పట్టణా లలో పూర్తిగా విజయవంతం గా ఎలాంటి అవాంఛనీయ సం ఘటన లేకుండా పూర్తి అయి నందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపా రు. చివరి రోజు రాత్రింబవళ్లు గణపతి నవరాత్రి ఉత్సవాల లో నిర్విరామంగా పనిచేసి ఎ లాంటి అవాంఛనీయ సంఘుట నలు చోటు చేసుకోకుండా గణ పతి ఉత్సవాలను పూర్తి చేసి నట్లు తెలిపారు. ముఖ్యంగా పెన్ గంగ వద్ద ఉట్నూర్ఏఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, అడిష న ల్ ఎస్పీలు సి సమైజాన్ రా వు, బి సురేందర్ రావు, ఆది లాబాద్ డిఎస్పీ ఎల్. జీవన్ రె డ్డి తో కలిసి నిమర్జనం ప్రక్రియ ను వేగవంతం చేసి సిబ్బం దికి సూచనలు ఇస్తూ, నిమర్జనం జిల్లాలో పూర్తి చేశారు.

# అట్టహాసంగా ముగిసిన గణపతి నిమజ్జోత్సవాలు

### శ్రీరామ్ నగర్ లో ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

### యువతతో ఉత్సాహంగా నృత్యం చేసిన ఎమ్మెల్యే

**ఖానాపూర్ సెప్టెంబర్ 7( ప్రజా జ్యోతి )**

ఖానాపూర్ పట్టణంలో శనివారం సాయంత్రం ప్రారంభమైన విగ్నేశ్వర శోభాయాత్ర అట్టహాసంగా సాగింది అర్ధరాత్రి వరకు పట్టణంలోని గణపతులన్నీ గోదావరిలో నిమజ్జనమై శాంతియుతంగా జరిగాయి మొట్టమొదట నెంబర్ వన్ గణేష్ మండపం శ్రీరామ్ నగర్ లో స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు అనంతరం యువతతో కలిసి కాసేపు నృత్యం చేసి అలరించారు సంప్రదాయ సిద్ధంగా ఎలాంటి డీజేల అలజడ లేకుండా భక్త శ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు ప్రతి ఏటా పది నుండి అర్ధరాత్రి వరకు అంగడి బజార్ మీదుగా తెలంగాణ చౌక్ చేరని నెంబర్ వన్ శ్రీరామ్ నగర్ గణేష్డు ఈ సంవత్సరం ఏడున్నర వరకే అంగడి బజార్ ముఖ్య మసీదు దాటు వేయడం చరిత్రతో పాటు సాంప్రదాయంగా శాంతియుతంగా జరిగేందుకు ఉతం పలికింది ఈసారి రాంనగర్ నెంబర్వన్ గణేష్ నెంబర్ వన్ గా పేరుగాంచారు శ్రీరామ్ నగర్ తో పాటు సాయి నగర్ అంబేద్కర్ నగర్ శివాజీ నగర్ శాంతినగర్ సుభాష్ నగర్ గాంధీనగర్ విద్యానగర్ పద్మావతి నగర్ ఇంద్రనగర్ ముఖ్య గణేష్ లంతా వివిధ రకాల మండపాలను ఏర్పాటు చేసుకొని ఆయా మండలాల నిర్వాహకులు అత్యంత ఉత్సాహంతో భక్తషద్ధలతో డీజేలు బాజాలతో శోభాయాత్రను ముఖ్య గల్లీల కూడళ్లలో సామూహిక డాన్సు చేసి కొనసాగింపజేశారు ఈ సందర్భంగా శాంతియుత పరిరక్షణలో ఖానాపూర్ సిఐ సిహెచ్ అజయ్ కుమార్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు మంత్రరాజ్యం సురేష్ కార్యదర్శి శ్యామ్ మోహన్ రావు తో పాటు కార్యవర్గం హిందూ ఉత్సవ సమితి వ్యవస్థాపకులు అల్లాడి వెంకటేశ్వర్లు రాచమల్ల రాజశేఖర్ జోగు రాజేశ్వర్ గ్రామ పెద్దలు సతీష్ రావు బిసి రాజన్న బక్క శెట్టి లక్ష్మణ్ ఆకుల శ్రీనివాస్ జన్నరపు శంకర్ పర్మి సురేష్ పరంకుశం శ్రీనివాస్ కారింగుల రాములు సుమన్ సందీప్ ప్రవీణ్ చల్ల చంద్రవాస్ అడ కట్ల రాజన్న ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మాజీ మున్సిపల్ చైర్మన్లు అంకం రాజేందర్ రాజుర సత్యం కావలి సంతోష్ మదిరె సత్యనారాయణ రాజేందర్ శ్రీపాద శేషాద్రి గౌరీకర్ రాజు,రాజ గంగన్న నిమ్మల శ్రీనివాస్ తో పాటు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పడాల లక్ష్మీనారాయణ తదితరులు శోభ యాత్రలో పాల్గొన్నారు నిమజ్జనం చివరి రోజు కావడంతో అన్ని మండపాల్లో నిర్వాహకులు గణపతి బోప్పా మోరియా మళ్లీ ఏడు జల్దీ రా అంటూ నినాదాలు చేసారు ఇదే సాంప్రదాయ పద్ధతి సమయపాలన ప్రతి ఏడు నిర్వహించాలని పట్టణ మండల గణేష్ భక్తమడలి కోరుతుంది నిమజ్జనంలో భాగంగా గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో గజ ఈతగాలతో పాటు మున్సిపల్ సిబ్బందిని ఫైర్ పోలీస్ సిబ్బందిని మోహరించారు



# సుప్రీంకోర్టు నోటీసులకు తక్షణ మే ప్రభుత్వం నివేదిక పంపాలి

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 7, (ప్రజా జ్యోతి)**

సుప్రీంకోర్టు ఇటీవల కేంద్ర, రా ష్ట ప్రభుత్వాలకు అందజేసిన నోటీసులకు తక్షణమే నివేదిక లు సమర్పించాలని, లంబాడీ లను ఎస్టీ జాబితా నుంచి తొ లగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు ల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, ఖబర్దార్ అని రాజ్ గౌడ్ సేవా సమితి రాష్ట్ర నాయకు లు హెచ్చరించారు. ఆదిలాబా ద్ జిల్లా కొమరం భీం భవనం లో ఆదివారం రాజ్ గోండు సేవ సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక స మావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గోండ్, ప్రధాన్ కొలం, నాయక పోడ్, తోటి, అంద్, తదితర 9 ఆదివాసి అ న్ని తెగల నాయకులు హాజర య్యారు. సుప్రీంకోర్టులో లంబా డీలను ఎస్టీ జాబితా నుంచి తీయాలని సోయం బాపూరా వు, తెల్లం వెంకట్రావు కేసు వేసి న సందర్భంగా రాష్ట్రాలకు, కేం ద్రాలకు నోటీసులు జారీ చేసిం దని, దీని దృష్ట్యా నివేదికలు వెంటనే పంపాలని ఈ సంద ర్భంగా ఏకగ్రీవంగా తీర్మానించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే నివేదిక పంపాలని సూచించారు. సో యం బాపూరావు, తెల్లం వెం కటరావు పై విమర్శలు, అను చిత వ్యాఖ్యలు చేస్తున్న లం బాడి నాయకులు మానుకొని ఈ గొండ్వాన ప్రాంతానికి వలస వచ్చినటువంటి లంబాడీలు విద్యా, ఉద్యోగ, నిధులు నియ మాకాలు, భూములు అన్నిటి నీ అక్రమంగా దోచు కుంటున్నా రని, వారిని వెంటనే తొలగిం చాలని, తెలంగాణ రాష్ట్ర వ్యా ప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న ఆది వాసులందరూ అన్ని సంఘా లు ఉద్యమం చేయడానికి సి ద్ధంకావడం జరిగిందని ఈ సం దర్భంగా హెచ్చరించారు. తెలం గాణ వ్యాప్తంగా ఉన్న శాసన సభ్యులు, మంత్రులు, ఎంపీ లు, మాజీ శాసనసభ్యులు, మాజీ ఎంపీలు, అందరూ కలి సి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి లంబాడి లను ఎస్టీలు కాదు అని సుప్రీం కోర్టుకు నివేదికలు పంపాలని, ఆదివాసి సమాజం తరఫున కోరుతున్నామని, లేదంటే ఆ దివాసి సమాజం చూస్తూ ఊ రుకోదు అని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా కలెక్టర్ లు, ఎంఆర్ఓ, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు, వీరందరికీ కూడా రాజ్ గోండు సేవ సమితి తర ఫున లంబాడీలకు ఎస్టీ సర్టిఫి కెట్లు ఇవ్వకూడదని ఈ సంద ర్భంగా ప్రతి ఎంఆర్ఓ ఆఫీస్ కి కలెక్టర్లకి ఐటిటిఏ ప్రాజెక్టు అధి కారులకి మెమొరాండం ఇవ్వ డం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగం వి షం రావ్ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి, షెడమాకి ఆనంద్ రావు రాష్ట్ర ఉపాధ్యక్షులు, కు మ్ర జంగు రాష్ట్ర ఉపాధ్యక్షులు, కుర్సెంగా తానాజీ రాష్ట్ర ఉపా ధ్యక్షులు, కొముర శ్యామ్ రావు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, పం ద్రం శంకర్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు, వేడమకొద్దు అది లాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెం ట్,గేడం నిరంజన్ ఆదిలాబాద్ జిల్లా రాం చెంచుఘాట్ సార్ మేడి, గ్రామ పటేళ్లు ప్రజలు పా ల్గొన్నారు. 1

# ఖానాపూర్ లో వినాయక నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

## తాత ముత్తాతల సిద్ధాంతం అనుసరించాలి





**ఖానాపూర్ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి )**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ హిందూ ఉత్సవా కమిటీ అధ్యక్షులు మంత్రరాజం సురేష్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శనివారంరాత్రి నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రత్యేక వేదికలో ఏర్పాటు చేసిన సంకృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి నృత్యలతో, ఆట, పాటలతో చిన్నారులు డాన్సులు చేస్తూ వచ్చిన భక్తులను ప్రజలను అలరించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మా బోజ్జు పటేల్ మాట్లాడుతూ, 1893లో స్వాతంత్ర్య సమరయోధుడు బాల గంగాధర్ టిలక్ వినాయక చవితి ఉత్సవాలను ప్రజల్లో జాతీయ, ఐక్యత నింపేందుకు ప్రారంభించారని గుర్తుచేశారు. ఆ ఆచారాన్ని మన తాతముత్తాతలు కొనసాగించారని, నేటికీ అదే సంప్రదాయాన్ని మనం గౌరవంగా పాటిస్తున్నామని తెలిపారు.ఈ ఉత్సవాలు కేవలం ఒక మతపరమైన వేడుక మాత్రమే కాదు, సమాజంలోని ప్రతి వర్గాన్ని ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఆధ్యాత్మిక సాంస్కృతిక శక్తి. చిన్నపిల్లలు, మహిళలు అందరూ పవిత్రతతో నిమజ్జనంలో పాల్గొనడం విశేషం అన్నారు.ఈ కార్యక్రమం ప్రభుత్వం లేదా ఏ వ్యక్తిగతం కాదు, అందరి పండుగ. వినాయకుని ఆశీర్వాదంతో ప్రతి ఒక్కరూ సుఖశాంతులు పొందాలని నిర్వాహకులు, ప్రజలు, అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలని మనస్ఫూర్తిగా కారుకున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు అంకం రాజేందర్ రాజురా సత్యం ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు నిమ్మల రమేష్ దొనకెన్ని దయాకర్ కడార్ల గంగ నరసయ్య తిలక్ రావు కావాలి సంతోష్ సీనియర్ జర్నలిస్ట్ రాచమల్ల రాజశేఖర్ మధిర సత్యనారాయణ హిందూ ఉత్సవ సమితి ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతామణి శ్రీనివాస కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో జాడి శ్రీనివాస్ కి “బెస్ట్ టీచర్ అవార్డు”



**ఖానాపూర్ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)**

గత 15 సంవత్సరాలుగా ఎన్ఎంఎంఎస్ ఇన్ఛార్జ్గా బాధ్యతలు స్వీకరించి, జెడ్ పి పి ఎస్ లింగాపూర్ జెడ్ పి పి ఎస్ మస్కాపూర్ పాఠశాలలలో సుమారు 185 మంది విద్యార్థులు ఎన్ ఎమ్ఎమ్ ఎస్ పరీక్షలో ఎంపిక కావడానికి కృషి చేసిన జడి శ్రీనివాస్ విశేష గౌరవం లభించింది విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంపొందించడంలో, అలాగే ఉదయం %-% సాయంత్రం అదనపు తరగతులు, దసరా, సంక్రాంతి సెలవులు ఆదివారాలలో సైతం ప్రత్యేక క్లాసులు నిర్వహించడం అనేక మంది విద్యార్థుల అభివృద్ధి సాధించడానికి ఆయన చేసిన కృషి విశేషమైనదని నిర్వాహకులు కొనియాడారు ఈ అంకితభావానికి గుర్తింపుగా, హైదరాబాద్లోని రవీంద్రభారతి వేదికగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ క్లబ్ జడి శ్రీనివాస్ ని “బెస్ట్ టీచర్ అవార్డు”తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ గవర్నర్ అమర్నాథ్ రావు మాజీ ఐఏఎస్ లక్ష్మీనారాయణ పలు వురు విశిష్ట అతిథులు పాల్గొని, ఆయనకు అవార్డు అందజేశారు.

# ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానాన్ని దర్శించుకున్న ఆత్రం సుగుణక్క



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 7, (ప్రజా జ్యోతి)**

జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థా నాన్ని ఆదివారం టీపీసీసీ ఉ పాధ్యక్షురాలు ఆత్రం సుగుణ క్క బుజంగారావు దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలి సి దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలోకి అడుగుపెట్టిన దంపతులను ఆలయ అర్చకు లు వేద మంత్రోచ్చరణల నడు మ ఘనంగా స్వాగతం పలికా రు. అనంతరం ప్రత్యేక పూజ లు, అర్చనలు నిర్వహించి స్వా మివారి ఆశీర్వాదాలు పొందా రు. అంతకుముందు ఆలయ చైర్మన్ జక్కు రవీందర్ను మ ర్యాదపూర్వకంగా కలిసి శాలు వాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లా డుతూ ధర్మపురి లక్ష్మీ నరసిం హస్వామి దేవాలయం తెలం గా ణలో ప్రసిద్ధ క్షేత్రం అని, ఇ క్కడ స్వామివారి దరికి వచ్చిన ప్రతి భక్తుడికి ఆత్మ సంతృప్తి ల భిస్తుందని పేర్కొన్నారు. సమా జంలోని ప్రతి ఒక్కరు సద్భావ న, ఐక్యతతో ముందుకు సాగేం దుకు స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆమె ఆ కాంక్షించారు. సుగుణక్క వెంట కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ కన్వీనర్ సునీల్ జాదవ్, కనక వెంకటే ష్, జ్ఞానేశ్వర్ తదితరులు ఉ న్నారు.

# ఇచ్చోడలో ఘనంగా గణేష్ నిమజ్జనం

**ఇచ్చోడ, సెప్టెంబర్ 7, (ప్రజా జ్యోతి)**

అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో గణేష్ నిమ జ్జనోత్సవ కార్యక్రమ ఘనంగా జరిగింది. శనివారం సాయం త్రం ఐదు గంటలకు ప్రారంభ మైన యశోద యాత్ర ఆదివా రం తెల్లవారుజామున ముగి సింది. మహిళలు యువకులు, పెద్ద ఎత్తున ఈ శోభాయాత్రలో పాల్గొని నృత్యాలు చేశారు. ఆదివారం వేకువజామున ఘనపయ్య గంగమ్మ ఒడికి చే రాడు. ఇచ్చోడ మండల కేం ద్రంలో శోభాయమానంగా జరి గిన శోభయాత్రలో పలువు నా యకులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చుట్టుప్రక్కల గ్రామాలు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి శోభాయాత్రను తిలకించారు. ఇచ్చోడలో పోటాపోటీగా గణేష్ నిమజ్జోత్సవ కార్యక్ర మం నిర్వహించారు. ఘనప తులను వివిధ రూపాలలో అ లంకరించి పెద్ద ఎత్తున శోభా యాత్ర నిర్వహించారు. గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా పోలీసులు అధికారులు, గట్టి భద్రత ఏర్పా ట్లు చేశారు. గ్రామపంచాయతీ అధికారులు, అగ్నిమాపక సి బ్బంది, రెవెన్యూ అధికారులు యశోద యాత్ర ఏర్పాట్లను పర్యవేక్షించారు.పోలీసుల అప్ర మత్తమై శాంతియుత వాతా వరణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ఘణంగా జరిగిం ది. ఇచ్చోడలో ప్రశాంతంగా శాంతియుతంగా నిమజ్జనం కార్యక్రమం నిర్వహించడంతో చివరగా పోలీసులు సైతం యువకులను మరింత ఉత్సా హ పరుస్తూ నృత్యాలు చేశా రు. ఇచ్చోడ సిఐ బండారి రా జు ఆధ్వర్యంలో పోలీసు బం ధో బస్సును ఏర్పాటు చేశారు. ఇక్కడ సమీపంలో ఉన్న ఎల్ల మ్మ కుంట చెరువులో గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేశారు. గణేష్ నిమజ్జోత్సవానికి ప్రత్యే క క్రేన్ ను ఏర్పాటు చేశారు.





# ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ మూడుసార్లు తలపడే అవకాశం

ఆసియా కప్ సెప్టెంబర్ 9న ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్ ప్రారంభానికి కొన్ని రోజులే మిగిలి ఉన్నాయి. ఆసియా కప్ కోసం భారత్ కూడా టీమ్ ఇండియాను ప్రకటించింది. అయితే ఈసారి భారత్, పాకిస్తాన్ మధ్య అతిపెద్ద మ్యాచ్ చూడవచ్చు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఇది మొదటి క్రికెట్ మ్యాచ్. ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ జట్లు మూడుసార్లు తలపడే అవకాశం ఉంది. ఆసియా కప్‌లో టీమ్ ఇండియా తన మొదటి మ్యాచ్ సెప్టెంబర్ 10న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ జట్టుతో ఆడనుంది. అదే సమయంలో పాకిస్తాన్ తన మొదటి మ్యాచ్ సెప్టెంబర్ 12న ఒమాన్‌తో ఆడనుంది. అయితే, సెప్టెంబర్ 14న జరిగే మ్యాచ్‌పై అందరి దృష్టి ఉంటుంది, ఎందుకంటే ఈ రోజున భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత మొదటి క్రికెట్ మ్యాచ్ ఇది. ఈ మ్యాచ్ దుబాయ్ క్రికెట్ స్టేడియంలో జరుగుతుంది.

# అదిలాబాదులో గంగమ్మ ఒడి కి చేరిన గణపయ్య

## అంగరంగ వైభవంగా జరిగిన శోభయాత్ర

## తెల్లవారుజామున గణపయ్య లకు పెన్ గంగా లో నిమజ్జనం

## తరలివచ్చిన వేలాదిమంది భక్తులు

## శోభయాత్రలో పాల్గొని భక్తుల తో కలసి స్టెప్పులు వేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే

## భారి పోలీసు బందోబస్తు

## దగ్గరుండి నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు

## పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 7, (ప్రజా జ్యోతి)



అదిలాబాదులో గణపయ్య ప్ర శాంతంగా శాంతియుతంగా గంగమ్మ ఒడికి చేరాడు. శని వారం మధ్యాహ్నాం బయలుదే రిన గణపయ్య ఆనందోత్స హా ల మధ్య భక్తుల పూజలందు కుంటూ ఆదివారం తెల్లవారు జామున గంగమ్మ ఒడికి చేరా డు. తెలంగాణలో రెండవ అతి పెద్ద 54 అడుగుల గణపతి వి గ్రహాన్ని ఆదిలాబాద్ జిల్లా కేం ద్రంలో కుమార్ గణేష్ మండలి వారు నూతి మీద గణపతి వ ద్ద ప్రతిష్టించారు. 54 ఏళ్లు పూ ర్తి కావడంతో 54 అడుగుల ఎ త్తయిన గణపతిని ప్రతిష్టించా రు. ఈ గణపతిని గంగమ్మ ఒ డికి చేర్చేందుకు అనేక ఇబ్బం దులు ఎదురవుతున్నాయని భావించి నిర్వాహకులు అక్కడే నిమజ్జనం చేశారు. ఆదిలాబా ద్ జిల్లా కేంద్రంలో ఈసారి దా దాపు 400కు పైగా గణపతి విగ్రహాలను ప్రతిష్టించారు. వీట న్నింటినీ ఆదిలాబాద్ కు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న పెన్ గంగా నదిలో నిమజ్జనం చేశారు. హిందు ఉత్సవ సమి తి ఆధ్వర్యంలో ఈ గణేష్ నిమ జ్జన శోభ యాత్ర ఘనంగా జరి గింది. విద్యార్థులు యువకులు పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్య క్రమాలు, నృత్యాలు ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున శోభ యాత్ర నిర్వ హించారు. జిల్లా కేంద్రంలోని శి శు మందిర్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పి అఖిల్ మహాజన్ స్థానిక ఎమ్మెల్యే పా యల్ శంకర్ లు గణపతి విగ్ర హానికి ప్రత్యేక పూజలు చేసి శోభాయాత్రను ప్రారంభించా రు. గణేష్ నిమజ్జన శోభ యా త్ర శోభాయమానంగా జరిగిం ది. వేలాదిమంది భక్తులు చు ట్టుపక్కల గ్రామాల నుండి తర లివచ్చారు. వినాయక నిమజ్జ నం సందర్భంగా జరిగిన శోభ యాత్రలో అంబేద్కర్ చౌక్ లో



ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా,ఎస్పీ అఖిల్ మహాజన్, ఎమ్మెల్యే పాయల శంకర్ లు భక్తులతో కలిసి నృత్యాలు చే సి ఆనందింప జేశారు. దీనికి ముందుగా మార్వాడీ ధర్మశా లలో హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన ప్రసాద కార్యక్రమా న్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించా రు. ఇందులో కలెక్టర్ రాజర్షి షా తో పాటు ఎస్పీ అఖిల్ మహాజ న్, ఎమ్మెల్యే పాయల శంకర్ లు పాల్గొని భక్తులతో కలిసి భో జనం చేశారు. జిల్లా కేంద్రంలో ని కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి గణేష్ నిమర్జనం శోభ యాత్రను ఎప్పటికప్పుడు రా త్రి సీసీటీవీ కెమెరాల ద్వారా రౌండ్ ద క్లాక్ మానిటరింగ్ చే స్తున్న అధికారులు, అన్ని మా ర్గాల్లో శాంతిభద్రతల తీరును జిల్లా కలెక్టర్ రాజర్షి షా,ఎస్పీ అఖిల్ మహల్ పరిశీలించారు. పెనుగంగా నది వద్ద ఎప్పటికప్పుడు గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్పీ పర్యవే క్షించి ప్రశాంతంగా శాంతియు తంగా నిమజ్జనోత్సవం నిర్వ హించారు. అదిలాబాదులో గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా అడుగడుగున పోలీసు బలగాలను మోహా రించి ముఖ్యంగా ప్రార్థన స్థలా ల వద్ద భారీ బందోబస్తు ఏర్పా టు చేశారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుం డా కట్టుదిట్టమైన భద్రతా ఏ ర్పాట్లు నిర్వహించారు. ఆది వారం తెల్లవారుజామున గణే ష్ నిమజ్జనోత్సవ కార్యక్రమం ప్రశాంతంగా ముగియడంతో జిల్లా అధికారులు, ప్రజా ప్రతి నిధులు ఊపిరి పీల్చుకున్నా రు. ఆదిలాబాద్ లో గణేష్ నిమజ్జనోత్సవం ప్రశాంత వా తావరణంలో జరగడం పట్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మె ల్యే పాయల్ శంకర్ లు భ క్తుల కు ప్రజలకు, నిమజ్జన శోభా



యాత్రకు సహకరించిన అధి కారులు, అనధికారులకు కృత జ్ఞతలు తెలిపారు.




# సింగరేణి దవాఖానాలో కనీస మౌలిక వసతులను కల్పించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలం

## టిబిజికేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి

మంచిర్యాల ,7,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):

రామకృష్ణాపూర్ సింగరేణి దవాఖానాలో కనీస మౌలిక వసతులను కల్పించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలం చెందిందని తెలంగాణా బొగ్గు గని కార్మిక సంఘం(టిబిజికేఎస్) టిబిజికేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి ఆదివారం ఆరోపించారు .ఈ ఆసుపత్రిలో చికిత్స కొరకు వచ్చే రోగులు వైద్యుల్ని కలిసే ముందుగా ఓపి నందు రిజిస్టర్ చేసుకొని వెళ్లాలని, ఈ సందర్భంలో ఆఫీస్ (ఓపి) ముందు వరుస క్రమంలో నిలబడటం కోసం కనీస షెడ్డు లేకపోవడం దుర్మార్గం అని, ఆసుపత్రికి రోగులు ఏదో ఒక అనారోగ్య బారిన పడిన వారు మాత్రమే ఇక్కడికి వస్తారని , కానీ ఇక్కడికి వచ్చిన తర్వాత క్యూ లైన్ లో నిలబడి కొత్త రోగాలను తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు . సింగరేణి ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు మౌలిక వసతుల కోసం సింగరేణి యాజమాన్యం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము అని చెప్తున్నప్పటికీ ఇక్కడ మాత్రం ఆచరణలో కనబడుటలేదు... యాజమాన్యం ఎక్కడో ఉన్న సింగరేణికి సంబంధంలేని సింగరేణి ఉద్యోగుల కుటుంబ సభ్యులకు సంబంధంలేని హైదరాబాదులోని కార్పొరేట్ ఆసుపత్రులలో రిసెప్షన్ కౌంటర్లకు సకల సదుపాయాల్ని కల్పించిన యాజమాన్యం క్రింది స్థాయిలో ఉన్న దవాఖానాలను పట్టించుకోవటం శోచనీయమని, కేవలం యాజమాన్యం ప్రకటనలు ఆరెండంబరాలకు తప్ప ఆచరణలో మాత్రం ఏమీ కనబడుటలేదన్నారు . కావున యాజమాన్యం స్పందించి వెంటనే రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో ఓపి దగ్గర షెడ్డు ఏర్పాటు, కూర్చోవడానికి కుర్చీలను ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలైన గాలి, నీరు లను సమకూర్చాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్ చేస్తున్నదన్నారు . లేకుంటే ఉద్యోగులు వారికుటుంబ సభ్యులతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు . హైదరాబాద్ లో సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సింగరేణి సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి నిర్ణయం మంచిదే అయినా , ఈ ప్రాంతం లో అనగా శ్రీరాంపూర్ ,మందమర్రి,బెల్లంపల్లి, రామకృష్ణాపూర్ ఏరియాల ఉద్యోగులు, ముఖ్యంగా విశ్రాంత ఉద్యోగులు,వారి కుటుంబాలు వయో భారం తో వ్యయ,ప్రయాసలకు ఓర్చి దాదాపు 300 కిలో మీటర్లు ప్రయాణం చసి ఎలా వస్తారానికి యాజమాన్యం మానవత దృక్పథం తో ఆలోచన చేయాలని ఈ ప్రాంతాలకు దగ్గర సింగరేణి సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని కోరారు



. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్ ,సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య , కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్ , కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి , గడ్డం వెంకటరెడ్డి, ఎండి లాల, గోనే స్వామి,ఏరియా సెక్రటరీలు మైపాల్ రెడ్డి, సాదుల భాస్కర్, గొర్ల సంతోష్, కుమారస్వామి ఉత్తేజి రెడ్డి, బుస్సా రమేష్, తుంగల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో "మహానది కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్" (ఎంసిఎల్ ) కు స్టడీ టూర్ కు ఎస్ సి ఎంఎల్ యు - ఐఎన్టీయూసీ ప్రతినిధులు



**మంచిర్యాల ,7,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో "మహానది కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్" (ఎంసిఎల్ ) కు సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఎస్సిఎంఎల్ యు ), ఐఎన్టీయూసీ ప్రతినిధులు సి. త్యాగరాజన్, కాంపల్లి సమ్మయ్య, జెట్టి శంకర్రావు, ఎండి అక్రమ్ లు స్టడీ టూర్ వెళుతున్నారు .ఈ నెల 8,9 తేదీలలో రెండు రోజుల పాటు వీరు మహానది కోల్ మైన్స్‌లో అమలవుతున్న నూతన ఉత్తమ విధానాలు, బెస్ట్ ఫాలోయింగ్ సిస్టమ్స్ ను అధ్యయనం చేసి, వాటి అనుభవాన్ని సింగరేణి సంస్థ అభివృద్ధికి ఉపయోగపడేలా వినియోగించుకునే దిశగా రెండు రోజుల స్టడీ టూర్ వెళుతున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి ప్రతినిధుల బృందంలో స్టడీ టూర్‌కు అవకాశం కల్పించేందుకు కృషి చేసిన ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, శాశ్వత వేజ్ బోర్డు సభ్యులు, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ కు స్టడీ టూర్ సభ్యులైన ఐఎన్టీయూసీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# బెల్లంపల్లి మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్ల జారీ జాప్యం

## పట్టించుకోని ఎం. ల్. ఏ వినోద్

## నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు

## ప్రజల్లో ఆగ్రహం

**బెల్లంపల్లి సెప్టెంబర్ 7(ప్రజాజ్యోతి)**

ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ఇంద్రమ్మ ఇళ్ల పథకం ఒక ప్రముఖ పథకంగా నిలుస్తోంది. నీరుపేదలకు సొంతయింటి కల కలిగించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా ఈ పథకాన్ని ప్రారంభించింది. అయితే బెల్లంపల్లి మున్సిపాలిటీలో ఈ ఇళ్లు జారీ చేయడంలో నెలల తరబడి ఆలస్యం జరుగుతుండటంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.క్షేత్ర స్థాయి లో అనేక సమస్యలు, జాప్యలు లబ్ది దారులను నిరాశకు గురి చేస్తోంది.ప్రభుత్వం ఇప్పటికే బడ్జెట్ కేటాయింపు చేసినా, మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన లబ్ధిదారుల జాబితా తుది దశకు రాలేదని సమాచారం. అధికారులు పలు సార్లు సర్వేలు నిర్వహించినప్పటికీ, ఫైనల్ జాబితా తయారీ పేరుతో కాలయాపన జరుగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనివల్ల వాస్తవ అర్హులైన పేద కుటుంబాలు ఇళ్ల కోసం ఎదురుచూస్తూ నిరాశకు గురవుతున్నారుఇకపోతే, పథకం ప్రకటన సమయంలో త్వరితగతిన ఇళ్లు అందజేస్తామని హామీ ఇచ్చిన ఎం. ల్. ఏ వినోద్, అధికార యంత్రాంగం ఇప్పుడు వివిధ కారణాలు చూపుతూ జాప్యం చేస్తోందని. , సర్వే నివేదికలు, ధృవీకరణ ప్రక్రియలు పేరుతో ఇళ్లు అందజేయడంలో జాప్యం అవుతున్నదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మరోవైపు స్థానిక ఎం. ల్. ఏ వినోద్ పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యం, పారదర్శకత లోపం కారణంగానే ఇళ్లు జారీ జరగడంలేదని చెబుతున్నారు. కొంతమంది నేతలు ఇళ్ల కేటాయింపులో రాజకీయ ప్రాధాన్యత, బంధుప్రీతి జోక్యం జరుగుతోందని ఆరోపిస్తున్నారు.

ఇక, ఇల్లు లేని నిరుపేద కుటుంబాలు వర్షాలు, ఎండలు, చలిలో






ఇబ్బందులు పడుతుండగా, ప్రభుత్వం అందించాల్సిన ఇళ్లు ఎప్పుడొస్తాయో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలి, వెంటనే ఇళ్ల జారీ ప్రక్రియ పూర్తి చేయాలి అని లబ్ధిదారులు కోరుతున్నారు.బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో వందలాది కుటుంబాలు ఇంద్రమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో, ఈ జాప్యం త్వరగా తొలగి,ఇల్లు లేని నిరుపేద ప్రజల కలలు నిజమవుతాయా అన్నదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.. ఎం. ల్. ఏ వినోద్ ఇప్పటి కైనా చొరవ తీసుకోని అర్హులైన వారికీ ఇందిరమ్మ ఇండ్లుమంజూరు తొందరగా చేపియాలి అని ప్రజలు కోరుకుంటున్నారు.

# చంద్రగ్రహణం సందర్భంగా మంచిర్యాల పట్టణంలోని పలు దేవాలయాల మూసివేత

**మంచిర్యాల ,7,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

చంద్రగ్రహణం సందర్భంగా మంచిర్యాల పట్టణంలోని పలు దేవాలయాలను మధ్యాహ్నం నుంచి మూసివేశారు. మంచిర్యాలలోని శ్రీ విశ్వనాథ ఆలయం అర్చకులు నరహరి శర్మ మాట్లాడుతూ, ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి ఆలయాన్ని మూసివేయడం జరుగుతుందని, రాత్రి 10 గంటలకు గ్రహణం ప్రారంభమై ఒంటిగంటకు ముగిస్తుందని తెలిపారు. వృద్ధులు, గర్భిణులు, బాలలు సాయంత్రం 5 గంటల లోపే భోజనం చేయాలని ఆయన సూచించారు. పట్టణంలో ఉన్న శ్రీవిశ్వనాథ ఆలయంతో పాటు, శ్రీ లక్ష్మీ గణపతి ఓంకారేశ్వర స్వామి దేవాలయం, లక్ష్మీనారాయణ మందిరం, వీరాంజనేయ దేవాలయం, తదితరుల ఆలయాలను మూసివేశారు,



# ఘనంగా భాద్రపద పౌర్ణమి - ఒపాసత దీక్ష తీసుకున్న మహిళలు

## సామూహిక అన్నదానం

వాంకిడి, సెప్టెంబర్07( ప్రజా జ్యోతి )

వాంకిడి మండల కేంద్రంలోని జెత్వాన్ బుద్ధ విహార్, ఖమానా గ్రామంలోని నాగసేన్ బుద్ధ విహార్ లో ఆదివారం భాద్రపద పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బౌద్ధ బిక్షువు భరద్వాజ్ ద్వారా ఖమనా వాంకిడి గ్రామాలకు చెందిన రమాబాయి మహిళా మండలికి చెందిన 30 మంది సభ్యులు ఒపాసత బౌద్ధ దీక్షను తీసుకొన్నారు. వారికి ఉపాసత బౌద్ధ దీక్షా తోపాటు అష్ట శీల దీక్షా ను కూడా వారికి ఈ కార్యక్రమంలో ఇచ్చినన్నట్లు బౌద్ధ భిక్షువు బంతే భరద్వాజ్ తెలిపారు. బౌద్ధ ఆచారం ప్రకారం వర్ష వాస్ కాలంలో అన్ని పౌర్ణమీలను ఎంతో పవిత్రంగా భావించి మహిళలు అష్టాంగ మార్గాలను పాటిస్తూ ఉంటారని,తద్వారా ప్రతి ఒక్క ఇంట్లో జ్ఞానం విరాజిల్లుతుంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, బౌద్ధ సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజి దుర్గే,బౌద్ధ ఉపాసకులు పాండుజి జాడే, కమన అధ్యక్షులు కోబ్రగడే కిషన్,మారుతి, శంకర్,రమాబాయి మహిళా మండలి జిల్లా కార్యదర్శి కృపావాణి,ఉపా అధ్యక్షురాల్లు రుక్మిణి,చునార్కర్ ధర్మభాయి, పూలే అంబేద్కర్ బుద్ద భూమి అధ్యక్షులు,మాజీ సీడీపీఓ చునార్కర్ సరోజ ,మండల అధ్యక్షురాలు కోబ్రాగడే గంగుబాయి, సావిత్రి బాయి,సిద్దార్థ యువజన సంఘం నాయకులు చంద్రమణి, అరుణ్,రమేష్, వేంకటి, చరణ్ ,శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.



# తాండూర్ లో ఘనంగా మిలాద్ ఉన్ నబి ర్యాలీ

**తాండూర్ సెప్టెంబర్ 07( ప్రజాజ్యోతి)**

మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబి పండుగ జరుపుకుంటారు ఈనెల 4వ తేదీన మండలంలోని అన్ని మసీదులలో మిలాద్ ఉన్ నబి సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా లోక కళ్యాణానికై ప్రార్థనలు నిర్వహించారు, ఆరోజు మండలంలో వినాయక నిమర్జనాల దృశ్య పోలీస్ వారి ఆదేశాల మేరకు ఈరోజు తాండూర్ జామా మసీద్ ఆధ్వర్యంలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ర్యాలీ నిర్వహించారు తాండూర్ నుండి మొదలుకొని ముస్లిం సోదరులు ర్యాలీగా ఐబీ కు చేరుకుని ఐబి మసీదు వద్ద నుండి తంగళ్ళపల్లి మసీద్ వరకు ర్యాలీ నిర్వహించి తిరిగి ఐబి మసీద్ వద్ద ముగించడం జరిగింది ఐబీ మసీద్ కమిటీ వారి ఆధ్వర్యంలో మసీదు వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు తాండూర్ సీఐ దేవయ్య ఆధ్వర్యంలో తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ ఎస్సై ఉస్మాని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో తాండూర్ ఐబి తంగళ్ళపల్లి మసీదుల కమిటీ సభ్యులు యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,



# నిహారిక జ్ఞాపకార్థంగా అనాథ బాలికకు సైకిల్ బహూకరణ

కాగజ్‌నగర్ రూరల్: సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)



గోదావరిఖని వాస్తవ్యులు కుదుదుల రాజన్ బాబు, స్వరూప దంపతుల కూతురు నిహారిక ఇంజనీరింగ్ పూర్తిచేసుకొని మంచి స్థాయిలో ఉన్న సమయంలో హఠాత్తుగా మృతి చెందడం కుటుంబ సభ్యులను తీవ్రంగా కలిచివేసింది. నిహారిక చదువు, కృషి, కలలు వృథా కాకూడదని భావించిన కుటుంబ సభ్యులు, ఆమె జ్ఞాపకాలను నిలుపుతూ మరొకరి జీవితంలో వెలుగుని నింపాలనే ఆకాంక్షతో ముందుకొచ్చారు. ఈ క్రమంలో నిహారిక జ్ఞాపకార్థంగా, కాగజ్‌నగర్ మండలం భట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని భామంచెను గ్రామానికి చెందిన పదో తరగతి చదువుతున్న నిరుపేద తల్లిదండ్రులు లేని అనాథ బాలిక మయూరికి సైకిల్ బహూకరించారు. ఈ కార్యక్రమం అంగవైకల్యం ఉన్నప్పటికీ ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ఆరేగూడ పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ గారి ప్రోత్సాహంతో జరిగింది. విద్యార్థుల పట్ల ఆయన చూపుతున్న అభిరుచి, సహకారంతో ఈ మంచి కార్యం ఫలప్రదాగా మారింది. ఈ సందర్భంగా పాల్గొన్న గ్రామస్థులు మాట్లాడుతూ నిహారిక జ్ఞాపకార్థంగా జరుగుతున్న ఈ సేవా కార్యక్రమం సమాజానికి ప్రేరణ. అలాగే లక్ష్మీనారాయణ గారు తన శారీరక పరిమితులను అధిగమించి చేస్తున్న సేవలు అభినందనీయం అని ప్రశంసించారు. కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు వంగరి ప్రవీణ్, మాజీ వార్డు మెంబర్ అయిల్లా శంకర్, శెట్టి వెంకటేష్, మారుశెట్టి రాజేశ్, పిప్పిరి రాధాకృష్ణ, మారుబోయిన, డేవిడ్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# జిల్లా కమిటీలో స్థానం పొందిన బీజేపీ నాయకులకు సన్మానం



తాండూరు సెప్టెంబర్ 07( ప్రజాజ్యోతి)

భారతీయ జనతా పార్టీ జిల్లా కమిటీలో తాండూర్ మండలానికి చెందిన బీజేపీ నాయకులకు స్థానం దక్కింది. ఆదివారం వారిని శాలువాలతో సత్కరించి సన్మానించారు.తాండూర్ భారతీయ జనతా పార్టీ జిల్లా కమిటీలో తాండూర్ మండలానికి చెందిన బీజేపీ నాయకులకు స్థానం దక్కింది. ఈ సందర్భంగా బీజేపీ( %దీజ్రూ% ) జిల్లా కార్యదర్శిగా రామగౌని మహీధర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధం మల్లేష్, సంఘర్ష్ శీతల్ ఎంపికయ్యారు. ఆదివారం వారిని శాలువాలతో సత్కరించి సన్మానించారు. తాండూర్ మండల ప్రధాన కార్యదర్శులుగా నియామకమైన పుట్ట కుమార్, మామిడి విగ్నేష్, మండల కార్యదర్శి గాదె రాజేశంను సన్మానించారు.ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యాల ఏమాజీ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దూడపాక భరత్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, రాష్ట్ర సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి, పులగం తిరుపతి, సీనియర్ నాయకులు మద్దర్ల శ్రీనివాస్, కేశెట్టి విజయ్, మండల కోశాధికారి రాచర్ల సురేష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి అరికల శంకర్, మండల కార్యవర్గ సభ్యులు ఆవుల చందు, ఎనగందుల తిరుమలేష్, సదాల శివ, చిలువేరు శాంతన్ కుమార్, చిలువేరు శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# 12 ఏళ్ల నాటి మన్మోహన్ ట్వీట్ తో కాంగ్రెస్ పై బీజేపీ ఫైర్

హైద్రాబాద్

సరిగ్గా 12 ఏళ్ల క్రితం నాటి ఒక సోషల్ మీడియా పోస్ట్‌ను ఆధా రంగా చేసుకుని బీజేపీ... కాంగ్రెస్ పార్టీపై ఆదివారం తీవ్రస్థాయిలో విమర్శలు చేసింది. నాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అధికారిక ఖాతా నుంచి వచ్చిన ఆ పోస్ట్, అప్పటి యూపీఏ ప్రభుత్వంలో ప్రధాని కార్యాలయం (పీఎంవో) ఎంత బలహీనంగా ఉండేదో చెప్పడానికి నిదర్శనమని బీజేపీ ఆరోపించింది. బీజేపీ ఐటీ విభాగం అధిపతి అమిత్ మాలవీయ ఈ విషయంపై 'ఎక్స్' వేదికగా స్పందించారు. 2013 సెప్టెంబర్ 7న ప్రధాని కార్యాలయం చేసిన పోస్ట్‌ను ఆయన ట్యాగ్ చేశారు. "అప్పటికీ, ఇప్పటికీ ఇదే తేడా" అంటూ తన విమర్శలకు పదును పెట్టారు. అప్పట్లో దేశ పరిస్థితి ఎలా ఉండేదంటే, స్వయంగా ప్రధానమంత్రి కార్యాలయం కూడా కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వ వైఫల్యాలను, గందరగోళాన్ని బయటపెట్టేలా పోస్టులు చేయాల్సి వచ్చిందని ఆయన అన్నారు. 2013లో మన్మోహన్ సింగ్ కార్యాలయం నుంచి వెలువడిన ఆ పోస్ట్‌లో, "మిస్టర్ రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేయడానికి నేను సంతోషిస్తాను – పీఎం" అని ఉంది. ఈ పోస్ట్‌ను ఉటంకిస్తూ మాలవీయ, "ఒక దేశ ప్రధాని కార్యాలయం అధికారిక ఖాతా నుంచి ఇలాంటి సందేశాలు పోస్ట్ చేయాల్సి వచ్చిందంటే, క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఎంత దారుణంగా ఉండేవో అర్థం చేసుకోవచ్చు" అని వ్యాఖ్యానించారు. యూపీఏ హయాంలో ప్రభుత్వ పాలనలో పార్టీ జోక్యం ఏ స్థాయిలో ఉండేదో, పీఎంవో వనరులను పార్టీ వ్యవహారాలకు ఎలా దుర్వినియోగం చేశారో దీని ద్వారా తెలుస్తోందని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో పీఎంవో నిర్ణయాధికారంలో ఎంతో స్పష్టత, పటిష్టత ఉన్నాయని, యూపీఏ హయాంలో అందుకు భిన్నమైన పరిస్థితులు ఉండేవని మాలవీయ పోల్చి చెప్పారు.

# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీజేపీ నాయకులు



కాగజ్ నగర్ రూరల్: సెప్టెంబర్7 (ప్రజాజ్యోతి)

కాగజ్‌నగర్ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో బీజేపీ పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నేత డా. కొత్తపల్లి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నిత్యావసర సరుకులపై పన్నులు భారీగా తగ్గించి పేదలకు భారం తగ్గించిన ప్రధాని మోడీ గారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శివకుమార్, మండల అధ్యక్షులు పుల్ల అశోక్, వలపదాసు శ్రీదేవి, చేరాల శ్రీనివాస్, అరుణ్ లోయ, వలపదాసు రమేష్ పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి – మందమర్రి ఎస్సై రాజశేఖర్..

మందమర్రి , సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి) :

తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు పొందటం లేదా రుణం ఇస్తామని చెప్పి గుర్తు తెలియని వ్యక్తులు సామాన్యులను మోసం చేస్తున్నారని ఎస్సై రాజశేఖర్ తెలిపారు. తాజాగా పట్టణంలో ఓ యువకుడు ఆన్‌లైన్ లోన్ పేరుతో డబ్బు కోల్పోయాడని తెలిపారు. పట్టణంలోని 3వ జోన్‌లో నివాసం ఉంటున్న యువకుడు, చదువు కోసం రూ. 50,000 రుణం కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేశాడని. యువకుడి ఆధార్, పాన్ కార్డు వివరాలు తీసుకుని, లోన్ ఆమోదమైందని చెప్పి, రూ. 37,500 ఫీజుల పేరుతో కట్టించారని తెలిపారు. డబ్బు కట్టినా లోన్ రాకపోవడంతో మోసపోయినట్లు తెలుసుకున్న యువకుడు సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కు ఫిర్యాదు చేశాడని తెలిపారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాజశేఖర్ తెలిపారు. సైబర్ నేరాల నుంచి అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత వివరాలైనా ఆధార్, పాన్, బ్యాంకు ఖాతా, ఓటీపీ వంటివి తెలియని వ్యక్తులకు చెప్పవద్దు అని అన్నారు. అనుమానాస్పద లింకులు ఎస్.ఎం.ఎస్, ఈ మెయిల్ లింకులను క్లిక్ చేయవద్దని ముందస్తు చెల్లింపులు రుణం, ఉద్యోగం, బహుమతి కోసం ముందు డబ్బు అడిగితే అప్రమత్తం కావాలని అన్నారు.

# రేషన్ కార్డుల జారిలో అక్రమాలు

అర్హులైన వారికి అందని ద్రాక్ష
డబ్బులిస్తే అర్హత లేకున్నా కార్డు
బెల్లంపల్లి, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి )

కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియలో అవినీతి రాజ్యమేలుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా తహసీల్దార్ కార్యాలయాలు లంచాల అడ్డాగా మారాయని, అర్హులైన పేదల నుంచి కూడా రేషన్ కార్డుల కోసం అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సామాన్య ప్రజల నుంచి, వివిధ వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.రేషన్ కార్డుల జారీలో అక్రమాలు బాగా జరుగుతున్నాయి తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఆహార భద్రత కల్పించాలనే లక్ష్యంతో కొత్త రేషన్ కార్డుల జారీని వేగవంతం చేసింది. అయితే, ఈ ప్రక్రియలో పలు అక్రమాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు అందుతున్నాయి. రేషన్ కార్డు కావాలంటే తహసీల్దార్ కార్యాలయాల్లోని మధ్యవర్తులు, కొంతమంది అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఒక్కో కార్డు కోసం రూ. 3000 నుంచి రూ. 5000 వరకు వసూలు చేస్తున్నారని, డబ్బులు చెల్లించకపోతే దరఖాస్తులను తిరస్కరిస్తున్నారని బాధితులు చెబుతున్నారు. ఈ అవినీతి దందా వెనుక కొంతమంది అధికారులు, సిబ్బంది హస్తం ఉందని తెలుస్తోంది. పెద్ద మొత్తమ్ లో డబ్బులు ఇస్తే అర్హత లేనివారికి కార్డులు జారీ అవుతున్నాయని అన్ని అర్హత లున్న వారికీ రిజెక్ట్ చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. అన్ని అర్హత లున్న ఒక బాధితుడికి ఇప్పటికి పలు సార్లు కార్డు రిజెక్ట్ చేసారని బాధితుల ఆవేదన చెందుతున్నారుకొత్త రేషన్ కార్డు కోసం అనేక సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నామని, ఇప్పుడు కార్డులు ఇస్తున్నా అవినీతి కారణంగా తమకు లభించడం లేదని పేద ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సార్లు సరిగ్గా దరఖాస్తులు ఉన్న తిరస్కరిస్తున్నారని, లేనిపోని కారణాలు చూపించి పనులను ఆలస్యం చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికి నిరుపేదలకు న్యాయం చేయడం లో అధికారుల తీరు మారడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రేషన్ కార్డుల జారీలో అవినీతి జరుగుతోందని వచ్చిన ఫిర్యాదులపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడే అధికారులు, మధ్యవర్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో అవినీతి అధికారుల పైన ఏసీబీ దాడులు జరిగాయని, అయినా అవినీతి పూర్తిగా నిర్మూలించబడలేదని తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కష్టాలను గుర్తించి, రేషన్ కార్డుల జారీని మరింత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా చేపట్టాలని ప్రజలు ఆశిస్తున్నారు. రేషన్ కార్డుల కోసం డబ్బులు డిమాండ్ చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మంచిర్యాల మాతా శిశు ఆసుపత్రి మూతతో రోగులు లేక,సందడి లేక బోసిగా మారి వెల వెల బోతున్న మాతా శిశు ఆసుపత్రి

## జేవోపాది కరువైందని బాధ పడుతున్న ఆటోవాలాలు, వర్షాలు తగ్గుముఖం పట్టినందున త్వరగా మాతా శిశు ఆసుపత్రిని తెరవాలని కోరుతున్న రోగులు

**మంచిర్యాల ,7,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

రోగులు లేక బోసిగా మారిన మంచిర్యాల జిల్లా కేంద్రం లోని మాతా శిశు ఆసుపత్రి. రోగులతో నిండిపోయి ప్రతి రోజు కళ కళ లాడే ఈ ఆసుపత్రి వెల వెల బోయి సందడి లేక బోసిగా కనిపిస్తున్నది . మంచిర్యాల జిల్లా కేంద్రం గోదావరి రోడ్లో గల మాత శిశు ఆసుపత్రి వద్ద గత కొన్ని రోజులుగా సందడి లేక బోసిపోయి కనబడుతుంది. మొన్నటిదాకా కురిసిన భారీ వర్షాల కారణంగా ఈ ఆస్పత్రి గోదావరి నదికి సమీపంలో ఉండడంతో , మంచిర్యాల గోదావరి నీరు ఆసుపత్రి వద్దకు కూడా చేరడంతో ముందు జాగ్రత్త చర్యగా రోగులను ఖాళీ చేయించారు. ఈ ఆస్పత్రిలో గర్భిణులకు, అలాగే డెలివరీ అయిన మహిళలకు ,చిన్నపిల్లలకు చికిత్సలు చేయుచున్నారు. ఈ ఆస్పత్రికి ఎక్కువగా జిల్లాలో ఉన్న మారు ప్రాంతాలతో రోగులతో పాటు, మంచిర్యాల పట్టణం, చుట్టుపక్కల రాష్ట్రాల కు చెందిన గర్భిణులైన మహిళలు ఈ ఆస్పత్రికి చికిత్స కోసం వచ్చి వెళుతుంటారు. ఈ ఆస్పత్రికి వచ్చే వారిలో దాదాపు పేదరికం, మధ్య తేరగతి కి చెందిన వారే కావడం గమనించాలి. వరద ఉధృతి కారంగా యుద్ధ ప్రాతిపదికగా ఉన్నత అధికారుల సలహా, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాల మేరకు ఇక్కడి రోగులను, డాక్టర్లను సిబ్బందిని మంచిర్యాల లో ఐబి చౌరస్తాలో గల మరో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న బెడ్లు సరిపోకపోతే చెన్నూరు, లక్షెట్టిపేట, బెల్లంపల్లి లలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా సర్దుబాటు చేశారు. అయితే రోగులకు కావలసి గ్లోవ్స్ ,ఇతర మందులు, మెటీరియల్ ఇక్కడ ఉండటం తో ఇక్కడి నుంచి తరలిస్తున్నారు .ఈ మాతా శిశు ఆసుపత్రి లో ప్రతిరోజు వందలాది మంది రోగులు వారి కుటుంబ సభ్యులతో ఎప్పుడు సందడిగా ఉండేది . ప్రస్తుతం మాతా శిశువు ఆస్పత్రి లో సందడి లేక వెలవెల బోయి బోసిగా దర్శనం ఇస్తున్నది. ఈ ఆస్పత్రిలో ఉన్న హాలు, మందులు తీసుకునే దగ్గర, పేర్లను నమోదు చేసుకునే వద్ద జనం లేక బేర్ మంటున్నాయి. అలాగే ఈ ఆస్పత్రికి



రావాలంటే మంచిర్యాల రామ్ నగర్ ఓవర్ బ్రిడ్జి దగ్గర ఆటోల ద్వారా, అలాగే ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారు మంచిర్యాల బస్టాండ్ నుంచి ఆటోల ద్వారా లేదా స్వంత ద్విచక్ర వాహాల మీద రాక పోకలు సాగిస్తుంటారు. ఆటోల వారికి కూడా గిరాకీ దొరికి వారి జీవనం కూడా గడిచిపోయేది. ఆసుపత్రి మూతతో అక్కడ ఉన్న ఆటో స్టాండ్ వద్ద కూడా సందడి పోయింది, అంతేకాదు ఆటోల వారికి జీవనోపాధికి కూడా గండి పడింది. అలాగే ఆస్పత్రి పక్కన ఉన్న టిఫిన్ సెంటర్, ఇతర వస్తువులను అమ్మే దుకాణ సముదాయాలని మూసి ఉన్నాయి. ఆస్పత్రికి వచ్చే రోగులు వారి కుటుంబాల గిరాకితో అక్కడ దుకాణదారులు తమ కుటుంబాలతో పొట్ట పోసుకునేవారు. ఆస్పత్రి మూతతో తమ బ్రతుకులు కూడా అకమ్య గోచరంగా తయారైందని లబోదిబోమంటున్నారు.






ప్రస్తుతం వర్షాలు పడడం లేదు. వర్షం తెరపి ఇవ్వడంతో ఆస్పత్రిని తెరుస్తారని ఆటోవాలాలు, దుకాణదారులు, రోగులు కూడా ఆశగా ఎదురుచూస్తున్నారు. కానీ నేటి వరకు సంబధిత జిల్లా వైద్య యంత్రాంగం, జిల్లా కలెక్టర్, సంబంధిత యంత్రాంగం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో వీరు ఇబ్బందులకు గురి అవుతున్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టినందున త్వరగా మాత శిశు ఆసుపత్రిని తెరవాలని అందరు కోరుతున్నారు.



# ప్రధాన మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం




**కాసిపేట సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వం జీఎస్టీ శ్లాబుల తగ్గింపు పై తీసుకువచ్చిన సంస్కరణలను హర్షిస్తూ ఆదివారం కాసిపేట మండలం ముత్యం పల్లి గ్రామంలో బీజేపీ కాసిపేట మండల అధ్యక్షుడు సూరం సంపత్ కుమార్ నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పేద మధ్య తరగతి కుటుంబాలకు మేలు చేకూరే విధంగా మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయం అని పేద ప్రజల సంక్షేమం కోసం మోదీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు దేవునూరి సంతోష్, రెడ్డి బాలరాజ్, మండల ఉపాధ్యక్షులు , భాకి కిరణ్, రెడ్డి చారూలత, దోమల రామచందర్, మండల కార్యదర్శి గుంపుల సదయ్య, మండల సభ్యులు నైతం వెంకటేశ్వర్లు, బీజేవైఎం నాయకులు ఆదర్శ్, మహేష్, సుబ్బు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ అందుకున్న కమలాకర్

**జన్నారం,సెప్టెంబర్7(ప్రజాజ్యోతి)**

మండలంలోని కిష్టపూర్ ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న మండలంలోని రేండ్ల గూడ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు దాముక కమలాకర్ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ అందుకున్నారు. అవార్డ్ అందుకున్న ఉపాధ్యాయుడు దాముక కమలాకర్ ప్రభుత్వం అందించిన అవార్డ్ ,సర్టిఫికెట్,10 వేల రూపాయల చెక్కును తల్లిదండ్రులు అందించి ఆశీర్వదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు నేను ఈ స్థాయిలో ఉండడానికి కారణం నన్ను కన్నా నా తల్లిదండ్రులు మరియు నాకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులని, వారికి నేను ఎంతో ఋణపడి ఉంటానని అన్నారు. అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడు దాముక కమలాకర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న,ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు అభినందించారు.



## భారీగా తరలి వచ్చిన భక్తులు

దండేపల్లి, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి):తెలంగాణా అన్నవరంగా ప్రసిద్ధి చెందిన గూడెం శ్రీ రమ సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం భాద్రపాద





పౌర్ణమీ సందర్భంగా స్వామి ని దర్శించుకునేందుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలతో పాటు కరీంనగర్,వరంగల్, నిజామాబాద్ నుంచి భక్తులకు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

**చంద్రగ్రహణంతో సత్యదేవుని ఆలయం మూసివేత**

ఆదివారం సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా మధ్యాహ్నం 12 గంటలకు స్వామి వారి మహా నివేదన అనంతరం ప్రధాన ఆలయంతో పాటు అన్ని అనుబంధ ఆలయాలు ముసివేశారు తిరిగి సోమవారం రోజున ఉదయం 5 గంటలకు సంప్రోక్షణ అభిషేకం తదితర ప్రత్యేక పూజల అనంతరం ఉదయం 9:30 నిమిషాలకు భక్తుల దర్శనాలు ప్రారంభం అవుతాయని ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ పేర్కొన్నారు.

## దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర మహాసభల పోస్టర్స్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ

**కాగజునగర్ టౌన్, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):**

కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో ఆదివారం దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర పదవ మహాసభల పోస్టర్స్ ని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఏమ్మెల్సీ దండే విఠల్ చేతుల మీదుగా ఆయన ఇంటిలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు ప్రభుత్వానికి వారదిగ నిలుస్తున్న జర్నలిస్టుల్లో ఒక దళిత జర్నలిస్టు ఫోరం యూనియన్ స్థాపించి రాష్ట్ర పదవ మహాసభ కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమని ఎమ్మెల్సీ అన్నారు. ఈ కార్యక్రమం లో దళిత జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈర్ల సతీష్, కొమురం భీమ్ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి రతన్ కుమార్, దళిత జర్నలిస్ట్ ఫోరం కమిటీ సభ్యులు సిద్ధార్థ, ఆంజనేయులు, ఈర్ల సునీల్, దుర్గం నిరంజన్, కడారి శీను, ప్రదీప్ పాల్గొన్నారు.



# సింగరేణి బలరామ్ సార్ దయ వల్లే తిరిగి ఉద్యోగాల్లో చేరబోతున్నాము ..జేఎంఈటీల సంతోషోత్సాహం

మంచిర్యాల ,7,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):
సింగరేణి సంస్థలో గతంలో వేర్వేరు కారణాలతో తొలగింపబడ్డ జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీలు (జేఎంఈటి )లు మళ్లీ విధుల్లోకి చేరే అవకాశం పొందారు. ఈ మేరకు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ నాయక్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో 43 మంది జేఎంఈటీలు విధులకు హాజరు కాకపోవడం, అవసరమైన ధృవపత్రాలు సకాలంలో సమర్పించకపోవడం వంటి కారణాలతో తొలగించబడ్డారు. ఇటీవల డిప్యూటీ లేబర్ కమిషనర్ ఆధ్వర్యంలో, సింగరేణి యాజమాన్యం, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ మధ్య జరిగిన త్రైపాక్షిక చర్చల అనంతరం, వీరిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ ఉత్తర్వులు వెలువడిన క్షణం నుంచి జేఎంఈటీలలో ఆనందం వెల్లివిరిసింది. కుటుంబ సభ్యుల ఆనందానికి హద్దుల్లేవు. బలరామ్ సార్ దయ వల్లే మాకు ఈ ఉద్యోగం తిరిగి వచ్చిందని ఆయనలో ఉన్న కరుణ, కార్మికుల కోసం అహర్నిశలు కష్టపడే తత్వం, దూరదృష్టి వల్లే మేము మళ్లీ సింగరేణిలో అడుగుపెడుతున్నామని ఈ అవకాశం మా కుటుంబాలను మళ్లీ నిలబెట్టబోతోంది అనే హర్షం వ్యక్తం చేశారు.ఈ నిర్ణయం సింగరేణి చరిత్రలో ఒక మానవతా ఉదాహరణగా నిలుస్తుందని జేఎంఈటీలు అన్నారు . తమ జీవితాలను పునర్నిర్మించిన బలరామ్ సార్‌కు ఎప్పటికీ రుణపడి ఉంటామని ఆయన దయ వల్లే మేము మళ్లీ గౌరవప్రదమైన జీవితాన్ని పొందుతున్నాం అంటూ కృతజ్ఞతలు తెలిపారు.

జేఎంఈటీల అభిప్రాయాలు.........

జర్పుల అశోక్ ......

2017లో నేను జేఎంఈటీగా ఉద్యోగం సాధించాను. కానీ గ్యాస్ టెస్టింగ్ సర్టిఫికెట్ సకాలంలో సమర్పించలేక తొలగించబడ్డాను. సీఎండీ బలరామ్ సార్ దయ వల్లే తిరిగి ఉద్యోగంలొ చేరబోతున్నాను. నేను, నా కుటుంబం మొత్తం ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటుంది.









తడబోయిన శ్రీకాంత్ .......

కొన్ని కారణాల వాళ్ళ విదులకు హాజరుకాలేక ఉద్యోగం కోల్పోయాను. మళ్లీ ఆ అవకాశాన్ని ఈ రోజు ఇచ్చిన బలరామ్ సార్ కు నా జీవితాంతం రుణపడి ఉంటాను. కష్టపడి పనిచేసి ఆయన విశ్వాసాన్ని నిలబెడతాను, జై సింగరేణి.

పైళ్ల సాయి చరణ్ .....

కుటుంబ సమస్యల వల్ల సకాలంలో ధృవపత్రాలు ఇవ్వలేక తొలగించబడ్డాను. ఇప్పుడు మళ్లీ బలరామ్ సార్ దయతో ఉద్యోగం రావడం మా ఇంట్లో పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చింది. ఆయనను మేము మా దేవుడిగా భావిస్తున్నాము .

# వినాయక నవరాత్రులు మంచిర్యాలలో దిగ్విజయంగా ప్రశాంతంగా జరిగాయి

### మంచిర్యాల పట్టణ హిందూ బంధువులకు నమస్సులు

### హిందూ ఉత్సవ సమితి సభ్యులు

**మంచిర్యాల, 7, సెప్టెంబర్ ( ప్రజా జ్యోతి):**

మంచిర్యాల పట్టణ పరిధిలో వినాయక చవితి నవరాత్రులు ప్రశాంతంగా దిగ్విజయంగా జరగడానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని మంచిర్యాల హిందూ ఉత్సవ సమితి కమిటీ సభ్యులు అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ, మంచిర్యాల పట్టణ పరిధిలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఐకమత్యం తో సనాతన ధర్మం ఉట్టిపడేలా వినాయక నవరాత్రులు ఘనంగా నిర్వహించుకుని ఎన్నడు లేని విధంగా సవంత్సరం ఆ గణనాధుని గంగమ్మ ఒడిలో విసర్జన చేసే ఘట్టం ఎంతో అద్భుతగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కు మంచిర్యాల హిందూ సమాజం తరుపున ధన్యవాదాలన్నారు. అలాగే ఈ కార్యక్రమం విజయవంతం కోసం ముఖ్యపాత్ర పోషించిన పోలీసు యంత్రాంగం, మున్సిపల్ యంత్రాంగం, విద్యుత్ శాఖ , అగ్నిమాపక శాఖ కు లకు కూడా ధన్యవాదాలు తెలిపారు. హిందుత్వ కార్యక్రమం కోసం పరోక్షంగా గాని, ప్రత్యక్షంగా గాని సహాయ, సహకారాలు అందించిన వారికి, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా లైవ్ టెలికాస్ట్ చేసిన యాజమాన్యాలకు,

పెద్ద ఎత్తున్న తరలి వచ్చిన మహిళా మణులకు, పుర ప్రముఖులకు, మరియు ముున్ముందు మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా హిందూ ఐక్యత కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టిన ఇలాగె సహాయ సహకారాలు అందించి హిందూ సమాజం కోసం పాటుపడే మమ్మల్ని అందరినీ ఆశీర్వదించాలని ప్రతి ఒక్కరినీ మరోసారి పేరుపేరునా కోరుకుంటున్నామని, సర్వేజనాః సుఖినోభవంతు హిందువునని జీవించు- హిందువునని గర్వించు అని హిందూ ఉత్సవ సమితి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ చుంచు కిరణ్, కర్ణ కంటి రవీందర్, సభ్యులు అన్నారు.



# మిలాద్ ఉన్ నబీ సంద ర్భంగా సిర్పూర్(టి) వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యం లో ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో రక్తదాన శిబిరం

## ముఖ్యఅతిథిగా పాల్గొ న్న ఎస్పై కమలాకర్, అన్ని దానాల కంటే రక్తదానం గొప్పదంటు రక్త దానం చేశారు




**సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 7, ప్రజా జ్యోతి న్యూస్:-**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కొమురం సిర్పూర్ (టీ) వెల్ఫేర్ సొసైటీ ఆధ్వ ర్యంలోప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్పై కమలాకర్ పాల్గొన్న సందర్భంలో కుల మతాలకు అతీతంగా హిందూ ముస్లింలు ఐక్య మత్యంతో సిర్పూర్(టి) వెల్ఫేర్ సొసైటీ యువకులు బెద భావం లేకుండా రక్త దానం చేశారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలు కూడా హిందూ ముస్లింలు కలిసికట్టుగా చేసుకున్న తరుణంలో మిలాద్ ఉన్ నబి పండగ సందర్భంగా హిందువులు ముస్లింలు ఐక్యమత్యంతో రక్తదానం చేశారు.ఈసందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పై కమలాకర్ కూడా యువకులందరితోపాటు రక్తదానం చేశారు.అనంత రం ఎస్పై కమలాకర్ మాట్లాడుతూ! అన్ని దానాల కంటే రక్త దానం గొప్పదని మేము డొనేట్ చేసిన రక్తాన్ని ఇంకొకరి ప్రాణాన్ని రక్షించడానికి అత్యంత ఉపయోగ పడు తుందని అన్నారు.ఇలాం టి మంచి కార్యక్రమాలు యువత చేపట్టడం హర్షిం చదగ్గ విషయమని అన్నా రు. సిర్పూర్(టి) వెల్ఫేర్ సొసైటీ సభ్యులను అభినందించారు.సొసైటీ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు అబ్దుల్ రఫీక్, రిజ్వాన్ ఉల్లా ఖాన్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదిన మిలాద్ ఉన్ నబీ శుభ సందర్భంగా సిర్పూర్ టీ వెల్ఫేర్ సొసైటీ తరపున రక్తదానం చేపట్టడం జరిగిందని తెలిపారు, ఈ సందర్భంగా కులాలకు మతాలకు అతీతంగా 40 మంది యువకులు రక్తదా నం చేశారన్నారు,రక్తదానం చేయడం వల్ల అత్యవసర సమయాల్లో ఎన్నో ప్రాణా లు రక్షించడం జరుగు తుందని స్పష్టం చేశారు, ప్రతి ఒక్కరూ సంవత్సరా నికి ఒక్కసారి రక్తదానం చేసి మరెన్నో ప్రాణాలు కాపాడాలని వివరించారు,

ఈ కార్యక్రమంలో ఎస్పై కమలాకర్, వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీఖ్,రిజ్వానుల్లా ఖాన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి యోగా పోటీలలో కొమురం భీం జిల్లా కు బంగారు బహుమతి సాధించిన. శ్రీయాన్

## కేసరి ఆంజనేయులు గౌడ్ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు




**వాంకిడి, సెప్టెంబర్ 07( ప్రజా జ్యోతి )**

తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన పోటీలలో కొమరం భీం జిల్లా నుండి రెండు బహుమతులు పొందడం జరిగింది సబ్ జూనియర్ కేటగిరి బాలుర విభాగంలో సుపైన్ పోజు విభాగంలో ఫాతిమా కాన్వెంట్ హై స్కూల్ కి చెందిన సిహెచ్. శ్రీయన్ 6వ తరగతి గోల్డ్ మెడల్ సాధించి నాడు మరియు లెగ్ బ్యాలెన్స్ విభాగంలో జెడ్ పి పి హైస్కూల్ కౌటాల 10వ తరగతి చదువుతున్న అఖిల్ సింగ్ నకు సిల్వర్ మెడల్ సాధించారు. ప్రథమ స్థానం పొందిన వారు ఈ నెల 28 న విజయవాడలో జరగబోవు జాతియ స్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం దక్కిందని బంగారు పతకం సాధించిన శ్రీయాన్ కు మెడల్ అభినందించిన తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్. రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంరెడ్డి. కొమరం భీం యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కేసరి ఆంజనేయులు గౌడ్. కోచ్ ఏడుకొండలు క్రీడాకారులను అభినందించారు.

# ఘనంగా వినాయక నిమజ్జనొస్తవం....

**వాంకిడి సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి )**

వాంకిడి మండల కేంద్రంలోని ఖిరిడి గ్రామంలో వినాయక నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు,వినాయక చవితిని పురస్కరించుకొని గ్రామంలో పలు వీధుల గుండా మండపాలను ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి నవరాత్రోత్సవాలను భక్తిశ్రద్ధలతో 11 రోజులపాటు గణనాథులకు కుంకుమ పూజలు, సరస్వతి పూజలతో పాటు,అన్నదానాలను నిర్వహించారు.పూజలు అందుకున్న గణనాథుల నిమజ్జనోత్సవ కార్యక్రమం వైభవోపేతంగా కోలాటాలు, డప్పులు, డీజేలు, బాణసంచా, యువత కేరింతల మధ్య గ్రామంలోని ఆయా వీధుల గుండా ఊరేగింపు నిర్వహించి కొమురం భీం ప్రాజెక్టు నది తీరాన గణనాథులను నిమజ్జనం చేశారు,నిమజ్జనం సందర్భంగా గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. గ్రామంలోని పలు వీధులలో ఏర్పాటుచేసిన మండపాలలోని వినాయకులను స్థానిక హనుమాన్ మందిర్ వద్దకు శోభయాత్రతో తీసుకొచ్చి పలు వినాయక మండపాల లడ్డూలకు వేలంపాట నిర్వహించారు. 11 రోజుల పాటు పూజలు అందుకున్న లడ్డును దక్కించుకునేందుకు పలువురు భక్తులు పోటీపడ్డారు



# మాలి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సేండే వాసు కి సన్మానం



**వాంకిడి సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)**

వాంకిడి మండల ఖిరిడి గ్రామంలో గణపతి నవరాత్రులను పురస్కరించుకొని నిమజ్జన కార్యక్రమంలో ఖిరిడి గ్రామ యువకులకు మంచి ప్రోత్సాహం ఇస్తూ మరియు మంచి మార్గంలో సలహాలు సూచనలు ఇస్తున్న సెండే వాసు మాలి సంక్షేమ సంఘం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు కి సేండే వాసు సతీమణి ధర్మపత్ని సెండే జ్యోతి కి పుణ్య దంపతులకు ఖిరిడి గ్రామ యువతీ యువకులు గ్రామ పటేల్ మరియు గ్రామ పెద్దల సమక్షంలో సన్మానం చేయడం జరిగింది.

## నిజాయితీ చాటుకున్న ఆటోడ్రైవర్

కడెం,సెప్టెంబర్ 7(ప్రజా జ్యోతి):
కడెం మండల కేంద్రానికి చెందిన ఆరోగ్య మిత్ర సుజాత,శనివారం తన కుమారుడితో కలసి బైక్ పై నిర్మల్ నుండి ఖానాపూర్ వెళు తుండగా మార్గమధ్యంలో కొండాపూర్ సమీపంలో జాతీయ



రహదారిపై తన కూతురు పెళ్లి కోసం చేయించిన నగలు 16 తులాల బంగారంతో ఉన్న బ్యాగును పడవేసుకుంది.అదే సమయంలో నిర్మల్ నుండి వస్తున్న లక్ష్మణచాంద మండలం రాచాపూర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ సాయి కుమార్ బ్యాగుని గమనించి తీసుకున్నాడు. సామాజిక మాధ్యమాల్లో విషయం ప్రచారం కావడంతో ఆదివారం బాధితులకు సమాచారం అందించి 16 తులాల బంగారం నగదు బ్యాగును అప్పగించి సాయికుమార్ ఉదారత చాటుకున్నాడు.

# బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలోబీజేపీ,కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు బిఆర్ఎస్.పార్టీలో చేరిక

**సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 7, ప్రజా జ్యోతి న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండ లం కేంద్రంలోని పారిగాం గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీ లకు చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న వారికి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపి పార్టీ నుండి పారిగావ్ గ్రామానికి చెందిన ఎల్కర్ చందు, గుణాకర్,అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన సాయినాథ్,గజానంద్, సిహెచ్.చందు,మోతిరామ్ కొండగుర్లే గొర్ల హీరమన్ ఆధ్వర్యంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సంద ర్భంగా బిఆర్ఎస్పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ! రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా ఐక్యమత్యం తో పని చేయాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో అస్లాం బిన్ అబ్దుల్లా పనస లక్ష్మణ్, కోకన్వీనర్ . కొండగూర్లే విలాస్,తదిత రులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నేతల ఆరా



**చెన్నూరు సెప్టెంబర్ 07( ప్రజాజ్యోతి)**

మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చెన్నూరు పట్టణంలో శ్రీకారం చుట్టిన అప్పుడే మంచిగుండే అనే కార్యక్రమంలో భాగంగా చెన్నూరు బీఆర్ఎస్ నేతలు పలు వార్డుల్లో పర్యటించి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై ప్రస్తుత ప్రజా సమస్యలపై ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, పాలనలో కాంగ్రెస్ వైఫల్యం చెందిందని, నాడు ఓట్లు వేసిన జనాలే కాంగ్రెస్ ప్రభుత్వంలో పాట్లు పడుతున్నట్టు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా స్వీకరించిన సమస్యలపై మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు బాల్క సుమన్ సైనికుల్లా పోరాడుతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాంలాల్ గిల్డా, రేవెల్లి మహేష్, దోమకొండ అనిల్, ఆరిఫ్, మహేందర్, నయాబ్, కొప్పుల రవీందర్, జోడు శంకర్, భోగె భారతి, పెండ్యాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రింకూ సింగ్ సూపర్ సెంచరీ

2025 ఆసియా కప్ టోర్నమెంట్ ముంగిట టీమ్ఇండియా ఫ్యాన్స్?కు అదిరే న్యూస్. ఆల్?రౌండర్ రింకూ సింగ్ సూపర్ సెంచరీతో రఫ్ఫాడించాడు. ఎడాపెడా బౌండరీలు బాదుతూ ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. రింకూ సూపర్ సెంచరీతో తన జట్టుకు విజయం కట్టబెట్టాడు. ప్రస్తుతం రింకూ ఇన్నింగ్స్? వీడియో సోషల్ మీడియాలో వైరల్?గా మారింది. రింకూ సింగ్ ప్రస్తుతం యూపీ టీ20 లీగ్?లో ఆడుతున్నాడు. ఈ టోర్నీలో రింకూ మేరత్ మావెరిక్స్ జట్టుకు ప్రాతనిధ్యం వహిస్తున్నాడు. తాజాగా గోరఖ్?పుర్?తో లఖ్?నవూ స్టేడియంలో జరిగిన మ్యాచ్?లో రింకూ శతకం బాది ఔరా అనిపించాడు. 168 పరుగుల ఛేదనలో 48 బంతుల్లోనే అజేయంగా 108 పరుగులు బాది మరో 7 బంతులు మిగిలుండగానే జట్టును గెలిపించాడు. ఈ ఇన్నింగ్స్?లో 8 సిక్స్?లు, 7 ఫోర్లు ఉండడం విశేషం. అయితే మేరత్ 168 పరుగుల ఛేదనలో 38 రన్స్?కే 4 వికెట్లు కోల్పోయింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన రింకూ గోరఖ్?పుర్ జట్టు బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఫోర్లు, సిక్సర్లతో మైదానాన్ని ఊపేశాడు. ఈ క్రమంలోనే వాసు వాట్స్ బౌలింగ్?లో వరుసగా మూడు సిక్సర్లు బాది అదరగొట్టాడు. దీంతో 45 బంతుల్లోనే రింకూ శతకం పూర్తి చేశాడు. కాగా, రీసెంట్?గా బీసీసీఐ ప్రకటించిన ఆసియా కప్ టోర్నీకి రింకూ సింగ్ ఎంపికయ్యాడు. భారత క్రికెట్ జట్టులోని 15 మంది సభ్యుల బృందంలో రింకూకు చోటు దక్కింది. అయితే శ్రేయస్ అయ్యర్ లాంటి ఆటగాడిని వదిలిపెట్టి, రింకూను ఎంపిక చేయడంపై విమర్శలు వచ్చాయి. అతడు 2025 ఐపీఎల్?లో ఆకట్టుకోలేదని, అదే టోర్నీలో అయ్యర్ 500ం పరుగులు చేశాడని నెటిజన్లు విమర్శలు చేశారు. అయితే ఆ విమర్శలను రింకూ తన తాజా ఇన్నింగ్స్?తో తిప్పికొట్టాడు. తన తుఫాన్ సెంచరీతోనే అన్నింటికీ సమాధానం ఇచ్చాడు.

## సిర్పూర్ (టి) హెచ్.పీ గ్యాస్ గ్రామీణ విత్రక్ మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్ ఆధ్వర్యంలోదుబ్బగూడా గ్రామంలో హెచ్.పీ గ్యాస్ సేఫ్టీ ఎల్పిజి పంచాయతీ అవగాహన కార్యక్రమం

**సిర్పూర్ టౌన్,: సెప్టెంబర్ 7, ప్రజా జ్యోతి న్యూస్ః**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండ ల కేంద్రంలో సిర్పూర్ హెచ్ పీ గ్యాస్ గ్రామీణ విత్రక్ మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్ ఆధ్వర్యంలో హెచ్పి గ్యాస్ సేఫ్టీ మరియు ఎల్పీజీ పంచాయతీ కార్యక్రమాన్ని వర్కర్లతో కలిసి నిర్వహించారు.



అనంతరం హెచ్.పీ గ్యాస్ డీలర్ మహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్ మాట్లాడుతూ! ఈ రోజు దుబ్బగూడా గ్రామంలో హెచ్.పీ గ్యాస్ సేఫ్టీ గురించి గ్రామంలోని మహిళలకు హెచ్.పీ గ్యాస్ వాడకంపై అవగాహన కల్పించారు. గ్యాస్ పైప్ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి మార్చాలని అన్నారు. దానిపై ఎక్స్పైరీ డేట్ ను చూసుకొని కొత్త పైపులను తీసుకొని వాడాలని అన్నారు. అదే విధంగా గ్యాస్ తో వచ్చే వివిధ వస్తువులు వాటి వినియోగం గురించి తెలిపారు. హెచ్.పీ గ్యాస్ వాడకంపై మీరు నేర్చుకున్న వాటిని మీ ఇంట్లో, బంధువులకు లగ్రామాలలో ప్రతి ఒక్కరికి నేర్పించాలని అన్నారు. కార్యక్రమంలో హెచ్.పీ గ్యాస్ డీలర్ మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్, గ్యాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల మహా సభలను జయప్రదం చేయండి

**భవన నిర్మాణ కార్మికులకు ఇ చ్చిన హామీలను అమలు చే యాలి**

**సిఐ టియు జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్**

**బోథ్, సెప్టెంబర్ 7, (ప్రజా జ్యోతి)**

ఈ నెల 10 న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహి స్తున్న భవన నిర్మాణ, నిర్మాణ రంగా కార్మికుల యూనియన్ జిల్లా మూడవ మహాసభలకు కార్మికులు అధిక సంఖ్యలో పా ల్గొని జయప్రదం చేయాలని సి ఐటియు జిల్లా కార్యదర్శి అన్న మొల్ల కిరణ్ పిలుపు నిచ్చారు. బోథ్ మండల కేంద్రంలోని గంగపుత్ర భవనంలో నిర్వహిం చిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ లు తీసు కువచ్చి బిల్డింగ్ అదర్ కన్స్ట్ర క్షన్ వర్కర్స్ అనుభవిస్తున్న హక్కులను చట్టాలను నిర్వీ ర్యం చేసేకుట్ర చేస్తుందని అ న్నారు. సిఐటియు ఆధ్వర్యం లో దేశవ్యాప్తంగా చేసిన అనేక పోరాటాల ఫలితంగా వెల్ఫేర్ బోర్డును నాడు ఏర్పాటు చేశా రని నేడు వెల్ఫేర్ బోర్డు నిధుల ను పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు . సుమారు 2554 కో ట్లను ఇతర కార్యక్రమాలకు ప్ర భుత్వం ఖర్చు పెట్టిందని అ న్నారు. కార్మికులు క్లేములు పె ట్టుకున్నవి విడుదల చేయ కుం డా పెండింగ్లో ఉంచుతున్నార ని, ఇది సరైన పద్ధతి కాదని, పెండింగ్ లో ఉన్న క్లైమ్ లన్నిం టినీ వెంటనే కార్మికుల ఖాతా ల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. నిర్మాణ కార్మికులకు గ తంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రతీ కా ర్మికునికి మోటార్ సైకిల్ లను పంపిణీ చేయాలని. 60 సంవ త్సరాలు నిండిన కార్మికులకి ప్రతినెల 10,000 పెన్షన్ రూ పంలో ఇవ్వాలని, పారితోషికా లను లక్ష రూపాయలకు పెం చాలని, ప్రమాద బీమా సౌక ర్యాన్ని 25 లక్షల రూపాయల కు పెంచాలని, మట్టి ఖర్చులకు 50 వేల రూపాయలు ఇవ్వాల ని, తదితర డిమాండ్ల సాధనకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆవ లంబిస్తున్న నిర్మాణరంగ కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికు లు ఐక్య పోరాటాలకు సిద్ధం కా వాలని, ఆ పోరాటాల రూప కల్పన కొరకు నిర్వహిస్తున్న ని ర్మాణ రంగ కార్మికుల సంఘం జిల్లా మహాసభలకు కార్మిక లో కం పెద్ద ఎత్తున హాజరై జయప్ర దం చేయాలని కోరారు. ఈ కా ర్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, మా సం లక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ అనిల్ మాసం, భవన నిర్మాణ యూనియన్ నాయకులు కిష్ట య్య, శంకర్, భాస్కర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# ఒవైసీకి థాంక్స్ చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి

## ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఎంఐఎం మద్దతు

## మద్దతు ప్రకటించిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ

## ఒవైసీకి ఫోన్ చేసి మద్దతు కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## సోషల్ మీడియా వేదికగా ఒవైసీకి ధన్యవాదాలు తెలిపిన సీఎం

## ఇంకా ఏ నిర్ణయం తీసుకోని బీఆర్ఎస్ పార్టీ

హైద్రాబాద్

ఉపరాష్ట్రపతి ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఇండియా కూటమి అభ్యర్థిగా బరిలో ఉన్న జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇస్తున్నట్లు ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆదివారం ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఫోన్ చేసి చేసిన విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ పరిణామంపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఒవైసీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. "జాతీయ ప్రయోజనాల దృష్ట్యా జస్టిస్ సుదర్శన్ రెడ్డి గారికి మద్దతుగా ముందుకు వచ్చినందుకు అసదుద్దీన్ ఒవైసీ భాయ్‌కి ధన్యవాదాలు" అని రేవంత్ రెడ్డి తన పోస్టులో పేర్కొన్నారు. అంతకుముందు, ముఖ్యమంత్రి తనతో ఫోన్‌లో మాట్లాడి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వాలని కోరినట్లు ఒవైసీ వెల్లడించారు. హైదరాబాదీ అయిన సుదర్శన్ రెడ్డికి ఎంఐఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. తాను జస్టిస్ రెడ్డితో కూడా మాట్లాడి శుభాకాంక్షలు తెలియజేసినట్లు ఒవైసీ పేర్కొన్నారు. వాస్తవానికి, ఎంఐఎం పార్టీ ఇండియా కూటమిలో భాగస్వామి కానప్పటికీ ఈ మద్దతు ప్రకటించడం గమనార్హం. మరోవైపు, "తెలుగు ఆత్మగౌరవం" నినాదంతో జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని రాజకీయ పార్టీలను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. అయితే, తెలంగాణలోని ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ ఇంకా ఏ అభ్యర్థికి మద్దతిచ్చేది ప్రకటించలేదు. రాష్ట్రానికి యూరియా కొరతను తీరుస్తామని హామీ ఇచ్చిన వారికే తమ మద్దతు ఉంటు ందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గతంలో వ్యాఖ్యాని ంచారు. రాజ్యసభలో బీఆర్ఎస్‌కు నలుగురు సభ్యులు ఉన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి భిన్నంగా ఉంది. అధికార టీడీపీ, జనసేన పార్టీలు ఎన్డీయేలో భాగస్వాములు కావడంతో తమ కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతు ప్రకటించాయి. అదేవిధంగా, ఏ కూటమిలోనూ లేని వైసీపీ కూడా ఎన్డీయే అభ్యర్థికే మద్దతు ఇస్తున్నట్లు తెలిపింది. మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన ఆ పార్టీ ఎంపీ మిథున్ రెడ్డి, ఈ ఎన్నికల్లో ఓటు వేసేందుకు మధ్యంతర బెయిల్ మీద శనివారం జైలు నుంచి విడుదలయ్యారు.

# తహసీల్లో తప్పటడుగులేలా..?

## - బిలాదాఖలా భూములను పట్టాలుగా మార్పు

## - కీలక అధికారుల సహకారంతో నిర్భయంగా అక్రమాలు

## - చర్యలు తీసుకోవాలంటూ ప్రజాసంఘాల డిమాండ్

చెన్నూరు సెప్టెంబర్ 07(ప్రజాజ్యోతి)

జిల్లా కలెక్టరేట్ లోని కొందరు కీలక అధికారుల సహకారంతో ఏకంగా బిలాదాఖలా భూములను పట్టాలుగా మార్చిన ఉదంతం చెన్నూరు రెవెన్యూ కార్యాలయంలో వెలుగు చూసింది. ప్రతిష్టాత్మక రెవెన్యూ చట్టాలను అపహాస్యం చేస్తూ చెన్నూరు రెవెన్యూ అధికారులు అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నాయని, మామూళ్ల మత్తులో నిబంధనలను తుంగలో తొక్కి బిలాదాఖలా, లావుని పట్టా భూములను పట్టాలుగా మారుస్తూ కోట్ల రూపాయలు విలువచేసే భూములను బడా బాబులకు అంటగడుతున్నారనే ఆరోపణలున్నాయి. చెన్నూరు శివారు సర్వే నెంబరు 867లో గల 8ఎకరాల 5గుంటల బిలాదాఖలా నమోదు చేయబడిన స్థలాన్ని చెన్నూరు రెవెన్యూ అధికారులు రెవెన్యూ చట్టాలకు విరుద్ధంగా పట్టాగా మార్చారు. చేతువారులో బిలాదాఖలాగా నమోదు చేయబడిన భూమి పట్టాగా మార్చడంపై చెన్నూరు తహసీల్దార్ మల్లిఖార్జున్ ను వివరణ కోరగా, గత అధికారుల తప్పిదం కారణంగా బిలాదాఖలాగా రికార్డుల్లో నమోదు చేయబడిందని, ఇటీవలే దానిని ఆయన సరిచేసి పట్టాగా మార్చినట్లు సమాధానం ఇవ్వడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. రెవెన్యూ చట్టాల ప్రకారం బిలాదాఖలా రూపంలో భూమిపై అర్హుడిగా పేర్కొన్న వ్యక్తి తదనంతరం ఆయన వారసుల పేరున మాత్రమే మార్చేందుకు వీలుండగా, చెన్నూరు రెవెన్యూ అధికారులు మాత్రం అందుకు విరుద్ధంగా బిలాదాఖలాగా నమోదు చేయబడిన భూమిని ఇతరుల పేరున పట్టాలుగా మార్చారు. నిబంధనలకు అనుగుణంగా అన్ని అర్హతలు కలిగి ఉన్న సామాన్యులు చెప్పులు అరిగేలా తాహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోని అధికారులు నిబంధనలకు విరుద్ధంగా బిలాదాఖలా, లావుని పట్టాలు కలిగి ఉన్న భూములను పట్టాలుగా మార్చడంపై స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలోనూ చెన్నూరు తహసిల్దార్ కార్యాలయంలో అనేక అక్రమాలు వెలుగు చూసినప్పటికీ ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించి మామూలుగానే తీసుకోగా, చెన్నూరు రెవెన్యూ కార్యాలయంలో అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ లావాదేవీల కారణంగా అధిక ఆదాయం వస్తున్న నేపథ్యంలోనే గత రెండేళ్లుగా చెన్నూరు తహసిల్దార్ బదిలీపై అధికారులు జాప్యం వహిస్తూ వస్తున్నారని, ఎన్నికల వేళ బదిలీలో వచ్చిన పలువురు తహసిల్దార్లు ఇప్పటికే బదిలీ కాగా చెన్నూరు తహసీల్దార్ ను మాత్రం బదిలీ చేయకుండా ఉన్నతాధికారులు సైతం చెన్నూరు రెవెన్యూ కార్యాలయంలో జరిగే అక్రమాలను కొమ్ముకాస్తూ భారీగా ముడుపులు పుచ్చుకుంటున్నారని ఆరోపణలు స్థానికంగా ఉన్నాయి. మామూళ్ల కోసమే జాతీయ రహదారి సమీపంలో గల కోట్లాది రూపాయలు విలువ కలిగిన సర్వే నెంబరు 867లో గల బిలాదాఖలా రూపంలో గల భూములను పట్టాలుగా మార్చారని, లావుని పట్టా, బిలాదాఖలా వంటి భూములను పట్టలుగా మారుస్తే విధుల నుండి భాహిష్కరిస్తారనే కఠిన నిబంధనలు రెవెన్యూ చట్టంలో ఉన్నప్పటికీ, ఎలాంటి బెరుకూ లేకుండా కాసుల కోసమే రెవెన్యూ నిబంధనలకు విరుద్ధంగా ఇలాంటి చర్యలు చేసే అధికారులపై విచారణ జరిపి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## అక్రమాలకు అడ్డాగా చెన్నూర్ రెవెన్యూ కార్యాలయం

## - బడికెల మధునయ్య, సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు

బంగారు బాతు వలే చెన్నూరు రెవెన్యూ కార్యాలయం అక్రమాలకు అడ్డాగా మారింది. గతంలో తాహసిల్దార్ కార్యాలయం ఆవరణలో గల సర్వే నెంబర్ 840లో గల ప్రభుత్వ స్థలంను ప్లాట్ల రూపంలో అమ్మేయడం, నేడు జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న సర్వే నెంబరు 867లో గల బిలాదాఖలాగా నమోదు చేయబడిన 8ఎకరాల 5గుంటల భూమిని నిబంధనలకు విరుద్ధంగా పట్టాలుగా మార్చడం దారుణం. అసైన్డ్, బిలాదాఖలా వంటి భూములను పట్టాలుగా మార్చిన అధికారులను విధుల నుంచి తొలగించాలి. కానీ చెన్నూరు రెవెన్యూ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలు వెలుగు చూస్తున్నా ఉన్నతాధికారుల నుండి మాత్రం స్పందన కరువు అవుతుంది. దీనినే ఆసరాగా తీసుకొని తప్పుడు పద్ధతిన సంపాదించిన ఓ కీలక అధికారి జిల్లా కేంద్రంలో భారీ ఇంటి నిర్మాణం చేపడుతుండగా మరో అధికారి ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్నాడు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చెన్నూరు రెవెన్యూ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలి.

